# విమర్శించి బోధించేది ఎవరు?

(1. పేతురు 3:15,16 సామెతలు 26:5 ను బట్టి “విమర్శ బోధ చేస్తున్నారంటూ” మాపై చెడు ప్రచారం చేయుచున్న సాతాను సంబంధులకు మా సమాధానం)

యేసుక్రీస్తు అనే నామము తప్పు, యషువ మెస్సీయ కరెక్టు: ఆదివారం ఆరాధన తప్పు, విశ్రాంతిదినమైన శనివారం కరెక్టు: ప్రభురాత్రి భోజనం అంటూ పగలు మన ఇష్టం వచ్చిన రోజున చెయ్యడం తప్పు, సంవత్సరానికి ఒక్కరోజు (నీసాను 14) మెస్సీయ మరణ దినమున రాత్రి సమయమునందు కరెక్టు: అంటూ వాక్యం ద్వారా అనేకమైన తప్పుడు సిద్ధాంతములను **విమర్శించి బోధించుచున్నందుకే** ఇతర సంఘాల నుండి బయటకు వచ్చి ఇందులో చేరి సత్యమును అంగీకరిస్తున్నారు.

**బోధించడమంటేనే విమర్శించడం (1 కొరింథీ 14:24) పరమ తండ్రియైన యావే గొప్ప విమర్శకుడు. విమర్శించి బోధించవాడు ఆయనే. ఆయన సేవకులు కూడా విమర్శించే బోధిస్తారు. విమర్శించుటవలన నిజమేదో తెలుస్తుంది. గనుక విమర్శ బోధకు అవసరం.**

### యావే విమర్శకుడు

1. యెషయా 3:13,14 యావే వాదించుటకు నిలువబడియున్నాడు. జనములకు **విమర్శించుటకు** లేచి యున్నాడు. యావే తన జనుల పెద్దలను వారి యధిపతులను **విమర్శింప** వచ్చుచున్నాడు.
2. ప్రసంగి 12:14 గూఢమైన ప్రతి యంశమును గూర్చి యావే **విమర్శ** చేయునపుడు ఆయన ప్రతి క్రియను మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును.
3. ప్రకటన 19:11 ఆయన నీతిని బట్టి **విమర్శ** చేయుచూ యుద్ధము జరిగించుచున్నాడు.
4. 1 కొరింథీ 4:4 నన్ను **విమర్శించువాడు** సర్వాధికారియే.
5. యిర్మీయా 6:15, వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసివచ్చెను గాని వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు గనుక పడిపోవు వారితో వారు పడిపోవుదురు. నేను వారిని **విమర్శించు** కాలమున వారు త్రొటిల్లుదురని యవే సెవలవిచ్చుచున్నాడు.
6. మత్తయి 11:22,24, **విమర్శ** దినమందు...

### యావే సేవకులు విమర్శకులు / తీర్పరులు

1. ద్వితీ 21:15 వారి (లేవీయుల) నోటి మాట చేత ప్రతి వివాదమును దెబ్బ విషయమైన ప్రతి వ్యాజ్యమును **విమర్శింపబడవలెను.**
2. జనులు వాజ్యమాడునపుడు నా విధులను బట్టి వారికి తీర్పు తీర్చుటకై వారు **తీర్పరులు** గా **(విమర్శకులు)** నియమింపబడుదురు. యెహెజ్కేలు 44:24.
3. 1 కొరింథి 14:24 అందరి బోధ వలన తాను పాపినని గ్రహించి అందరి వలన **విమర్శింపబడును.** అప్పుడతని హృదయ రహస్యములు బయలుపడును.

4. పరిశుద్ధులు లోకమునకు **తీర్పుతీర్చుదురు** అని మీరెరుగరా? 1 కొరింథి 6:1-5

□ **యోహాను బోధను పరిశీలిద్దాం! (యోహాను చేసింది విమర్శబోధ కాదా?)**

- నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయము కాదని యోహాను చెప్పగా.... మత్తయి 14:3
- హేరోదు తన సహోదరుడగు ఫిలిప్పు భార్యయైన హేరోదియగు పెండ్లిచేసి కొనినందున యోహాను - నీ సహోదరుని భార్యను చేర్చుకొఉట నీకు న్యాము కాదని హేరోదుతో చెప్పెను. మార్కు 6:17.
- అయితే చతుర్ధాతిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును, యోహాను అతని గద్దించినందుకు... లూకా 3:19.

□ **నాతాను బోధను పరిశీలిద్దాం! (నాతాను చేసింది విమర్శబోధ కాదా?)**

- ప్రవక్తయైన నాతాను దావీదును ఊరియా భార్య విషయంలో గద్దించిన సంగతి కూడా చదవండి. 2 సమూ 12వ అధ్యాయం **(నాతాను చేసింది విమర్శబోధ కాదా?)**

**బైబిల్లోని బోధకులంతా విమర్శించే బోధించారు.** తప్పుడు పనులు చేసేవారు విమర్శబోధ ముందు ఆగలేరు. విమర్శబోధను తట్టుకోలేరు. అందుకే సైడ్ అయ్యిపోతారు. సాతాను సంబంధులు వాళ్ళ స్థానం నిలుపుకోలేక బయటకు పోతారు. (యోషయా 14:12,14)

పొరుగువారి భార్యలను చూచి సకిలించువారు (యిర్మియా 5:8) పొరుగువారి భార్యలతో వ్యభిచరించువారు (యిర్మియా 29:22) మందిరమునకు వచ్చు స్త్రీలతో వ్యభిచార సంబంధములు కల్గియుండువారు (1. సమూ 2:22) పరమతండ్రికి అసహ్యులు

**"అందుకాయన - తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించువాడగును. మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లి చేసికొనిన యెడల ఆమె వ్యభిచరించునదగునని వారితో చెప్పెను. మార్కు 10:11,12" (మెస్సీయ చెప్పిన ఈ మాటలు విమర్శించినట్లు లేవా?)**

**- భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల ఎలోహీంయగు యావే సెలవిచ్చుచున్నాడు. మలాకీ 2:16,14,15 వచనాలు కూడా చదవండి. (ఈ వాక్యం మివర్శించినట్లు లేదా?)**

వ్యభిచారులు ఆయనకి సేవకులుగా ఉండకూడదు. వ్యభిచారులు ఆయన సేవకులు కారు. **ముగ్గురు భార్యలను, ఇద్దరు భార్యలను కలిగినవారు వాక్య ప్రకారం వ్యభాచారులు గనుక సమాజంలో వారికి పదవులు గాని బలిపీఠం ఎక్కడానికి గాని అర్హతలు ఉండవు. వాక్యం తెలిసిన యాజకుడు వారిని సభ్యులుగా వచ్చి కూర్చుని వెళ్ళిపోవడానికే అనుమతిస్తాడు గాని బోధకులుగా అభిషేకించడు.** గనుక ఇలాంటి వ్యభిచారులు సంఘకాపరులు ఎలా అవుతారు?

అధ్యక్షపదవి ఆశించువాడు ఏకపత్నీపురుషుడైన యుండాలని బైబిలు బోధిస్తుంటే (1 తిమోతి 3:2) వ్యభిచారులను సేవకు ఎలా అభిషేకించాలి? వాళ్ళు ఎవరికి సేవకులు? వాళ్ళని యావే అంగీకరిస్తాడా? యావే వాళ్ళను పిలిచాడా? రాజులను, యాజకులను కూడా వ్యభిచారులనుగా ఉండవద్దని బోధించిన యావే (ద్వితీ 17:17, లేవీ 21:7,13, సామెతలు 31:3) వ్యభిచారులను తన సేవకు పిలుచుటయా? **(బైబిల్లో ఏ వ్యభిచారిని పోల్చుకుని మీరు సేవ చేస్తున్నారో చెప్పండి?)** ఆయన పిలుపు లేకుండా సేవకని పరుగెట్టే దొంగ బోధకులు వీరే. **విశ్వాసులారా! మీ బోధకునికి ఎంత మంది భార్యలో అడిగి తెలుసుకుని అట్టి వ్యభిచార బోధకులను వదిలి సత్యమును వెంబడించండి. వ్యభిచార బోధకులు పరలోకమునకు అర్హులు కారు.**

**ప్రజలు చెడునుకోరుకున్నంతగా మంచిని కోరుకోరు. చూడండి ఈ ప్రజలు ఎవరిని కోరుకున్నారో? అయితే మరి శిక్ష అనుభవించవలసి వచ్చినప్పుడు తట్టుకునే శక్తి ఈ ప్రజలకు ఉన్నదా?**

- మాకు బరబ్బాయే కావాలి (మత్తయి 27:20), మాకు షెబయే కావాలి (2 సమూ 20:1-2), మాకు ఆచారమే కావాలి (మత్తయి 15:6), మాకు త్రాగుబోతు బోధకులే కావాలి (మీకా 2:11), మాకు మా రక్తసంబంధే కావాలి (న్యాయాధి 9:1-4), మాకు మా రాజే కావాలి (1 సమూ 8:19,20), మాకు అబ్షలోమే కావాలి (2 సమూ15:10), మాకు సంస్థే కావాలి (1 రాజులు 22:6), మాకు ఒక దేవత (బంగారుదూడ) కావాలి (నిర్గమ 32:1), మాకు దూడ యాజకులే కావాలి (2 దిన 11:14,15, 13:9), మాకు అనుకూల బోధకులే కావాలి (2 తిమోతి 3:4) ప్రజలకు సత్యము కన్నా అబద్ధములను, అబద్ధికులను నమ్మటే ఇష్టం (యిర్మీయా 5:30,31) కాని అబద్ధికులు అగ్నిగుండమునకే గాని పరలోకమునకు నిర్ణయింపబడినవారు కారు.

- మరియు ప్రస్తుతము నందు సమస్త శిక్షయు దు:ఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు. హెబ్రీ 12:11. అలాగే ఈ వచనాలు కూడా చదవండి. ఆమోసు 5:10, మీకా 7:4, హోషేయ 14:9, 2 తిమోతి 4:3, సామెతలు 9:7, **నేను వారిని విమర్శించు కాలమున వారు తొట్రిల్లుదురని యావే సెలవిచ్చుచున్నాడు. యిర్మీయా 6:15,**


**వివరములకు వ్రాయండి సంప్రదించండి :**

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా**

ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613